


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 366 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 16 మార్చి 2025 | వెల : 4/-




## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!

- సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు
- కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సన్నాహాలు
- హోమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనది
- అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉంది.

# దమ్ముంటే.. అసెంబ్లీకి రా!

- మీరు వచ్చినప్పుడే చర్చ.. కేసీఆర్‌కు రేవంత్ సవాల్
- ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారు
- కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారు
- కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారు
- కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా
- 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారు
- గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదు



హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయల సీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన - మిగతా3లో

# మా ముఖ్యమంత్రి స్పీచ్ అద్భుతం

- ముఖ్యమంత్రి స్పీచ్లో అప్పులు, వడ్డీలు లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారు
- 'ఈ 15 నెలల్లో మేము చేసిన అప్పు 4500కోట్లే
- రేపట్నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కార్యకర్తలే చేసుకుంటారు
- సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శనివారం నాటి తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అద్భుతంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశంసించారు. ముఖ్యమంత్రి స్పీచ్లో అప్పులు, వడ్డీలు లెక్కలు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పారన్నారు కోమటిరెడ్డి. అసెంబ్లీ లాబీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో ముచ్చటించారు. 'ఈ 15 నెలల్లో మేము చేసిన అప్పు 4500కోట్లే. రేపట్నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కార్యకర్తలే చేసుకుంటారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. సోషల్ మీడియా - మిగతా3లో





## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'


- రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు
- వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా
- రాహుల్ పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం




## నన్ను కూడా కొట్టారు.. ఏడు రోజులు జైలు తిండి తిన్నా

- అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగింది
- అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు
- మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం
- నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను
- అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?



- కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేయడమే
- డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగలేదు...
- కేసీఆర్ ఇట్లనే చేస్తే ప్రజలు గద్దె దింపేసిన సంగతి గుర్తుంచుకోండి
- 6 గ్యారంటీలపైన, ప్రజా సమస్యలపై చర్చించే దమ్ముందా?
- 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతున్నా పట్టింపులేదా?
- హైదరాబాద్ డ్రగ్స్ కు అడ్డాగా మారినా చర్యలేవి?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై డ్రామాలాడుతున్నయ్
- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమే
- బీఆర్ఎస్ ను పెంచి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర
- ఆ రెండు పార్టీలే రహస్య భేటీలు జరుపుతున్నాయి
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్

తెలంగాణకు నిధులివ్వడం లేదని కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ పై కేంద్రం గైడ్ లైన్స్ రూపొందించలేదని, ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని చెప్పారు. నిర్ణయమే తీసుకోనప్పుడు దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. తమిళనాడులో డీఎంకే, కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాల పరిస్థితి దారుణంగా ఉందని, ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అందుకే లేని సమస్యలను సృష్టించి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ లో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయం కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలో భాగమేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ రెండు పార్టీలకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే అసెంబ్లీలో సస్పెన్షన్ పేరుతో బీఆర్ఎస్ కు మరో ఆయుధాన్ని కాంగ్రెస్ అందించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని జాకీ పెట్టినా లేపినా ప్రజలు నమ్మడం - మిగతా3లో



## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై మరో దాడి

- చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో ఆర్మీ కాన్వాయ్ లక్ష్యంగా దాడి
- పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించినట్లు సమాచారం
- గత 24 గంటల్లో ఇది రెండో దాడి



## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

- కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ
- 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవు
- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారు.
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్

హైదరాబాద్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల - మిగతా3లో

# ఏక్‌నాథ్ షిండే కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు'



**ముంబై:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఒకానొక సమయంలో కాంగ్రెస్ లో జాయిన్ అయ్యేందకు మొగ్గ చూపారన్నారు శివసేన(యూబీటీ) నేత, ఉద్ధవ్ ఠాక్రేకు అత్యంత సన్నిహితుడు సంజయ్ రౌత్. ఆ విషయం తనతో పాటు కాంగ్రెస్‌లో కొంతమంది నేతలకు సైతం తెలుసంటూ ఎంపీ సంజయ్ రౌత్ నొక్కి మరీ చెప్పారు. ఈ క్రమంలోనే దివంగత కాంగ్రెస్ నేత అహ్మద్ పటేల్ తో ఏక్‌నాథ్ షిండే బేరసారాలు జరపారన్నారు. ఇప్పుడు ఆ విషయాన్ని చెప్పడానికి అహ్మద్ పటేల్ మన మధ్య లేరని, ఇంకో సీనియర్ నేత, మాజీ సీఎం పృథ్వీరాజ్ చౌహాన్ కు ఈ విషయం తెలుసన్నారు. దీనిపై ఇంతకు మించి తాను ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని స్పష్టం చేశారు సంజయ్ రౌత్. అయితే సంజయ్ రౌత్ కామెంట్లపై పృథ్వీరాజ్ చౌహాన్ ను మీడియా సంప్రదించగా, ఆయన మాట్లాడటానికి నిరాకరించారు. మరొకవైపు ఏక్‌నాథ్ షిండే కూడా అందుబాటులో లేరు. ఇందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలంటే ఏక్ నాథ్ షిండ్, పృథ్వీరాజ్ చౌహాన్ లు స్పందిస్తే గానీ క్లారిటీ రాదు. 2022లో శివసేన(యూబీటీ) నుంచి ఏక్‌నాథ్ షిండే దూరం కావడంతో పాటు ప్రత్యేక వర్గంతో మహాయుతి కూటమిలో జాయిన్ అయ్యారు. దాంతో శివసేన రెండు ముక్కలైంది. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు ఏక్‌నాథ్ షిండే సీఎం అయ్యారు. ఆపై 2024లో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో పాటు అందులో బీజేపీకి అత్యధిక సీట్లు రావడంతో దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అయ్యారు. ప్రస్తుతం ఏక్‌నాథ్ షిండే మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితం ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండేల మధ్య విభేదాలు వచ్చాయంటూ ప్రచారం జరిగింది. దీనికి బలం చేకూరుస్తూ ఏక్‌నాథ్ షిండే మీడియా ముఖంగా కొన్ని ఘాటు వ్యాఖ్యలు సైతం చేశారు. తన బలమేమిటో కొంతమంది తెలుసుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు. తన చరిత్ర ఏమిటో గతాన్ని అడిగితే చెబుతుందంటూ కూటా శివసేనను ముక్కలు చేసిన చరిత్రను చెప్పుకొచ్చారు. ఇదే వార్నింగ్ మహారాష్ట్ర బీజేపీకి కూడా పరోక్షంగా ఇస్తున్నారా? అని ఏక్‌నాథ్ షిండే వ్యాఖ్యల ద్వారా అనుమానం కల్గింది.

# హిందీపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు.. డీఎంకే నేతల రియాక్షన్



జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యల నేపథ్యంలో హిందీ భాషా వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే తాజాగా పవన్ వ్యాఖ్యలపై డీఎంకే ప్రతినిధి డాక్టర్ సయ్యద్ హఫీజుల్లా స్పందించారు. ఈ క్రమంలో తమిళనాడు ఎప్పుడూ హిందీని వ్యతిరేకించినట్టు కాదని, మేము వ్యతిరేకించేది ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషను బలవంతంగా రుద్దొద్దని డాక్టర్ హఫీజుల్లా అన్నారు. తమిళనాడు సుదీర్ఘ కాలంగా హిందీకి బలవంతపు ప్రాధాన్యత ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తోందన్నారు.

**అవగాహన లేనట్టు..**

ఈ నేపథ్యంలో భాషా విధానం, విద్యలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను ప్రోత్సహించేందుకు డీఎంకే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం ద్వారా కేంద్రం హిందీని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తోందని, అయితే తాము దీన్ని నిరంతరం వ్యతిరేకిస్తున్నామని ఆయన చెప్పారు. హిందీని స్వేచ్ఛగా నేర్చుకోవాలనుకునే వారికి ఎలాంటి అభ్యంతరం లేదని, ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో తమిళనాడు భాషా విధానంపై పవన్ కల్యాణ్‌కు సరైన అవగాహన లేనట్టు ఉందన్నారు.

**ఎలాంటి అడ్డంకులు లేవు..**

తమిళ సినిమాలు హిందీలోకి డబ్ చేయడం వాణిజ్య ప్రయోజనాల కోసం మాత్రమేనని డీఎంకే నిర్వాహకులు అన్నారు. మూవీలు డబ్బింగ్ చేయడం ఒక వ్యాపార నిర్ణయం. కానీ భాషా విధానం ఒక సామాజిక, రాజకీయ అంశం. వీటిని కలిపి చూడటం తగదని హఫీజుల్లా స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇష్టంతో హిందీ నేర్చుకోవాలనుకుంటే వారికి ఎలాంటి అడ్డంకులు లేవన్నారు. కానీ, ప్రభుత్వం అనుసరించి చాల్సిన భాషా విధానం వేరుగా ఉంటుందని డీఎంకే తెలిపింది.

**హిందీకి వ్యతిరేకంగా..**

సీనియర్ డీఎంకే నాయకుడు టికెఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ తమిళనాడు భాషా విధానం చాలా కాలంగా స్థిరంగా ఉందని చెప్పారు. 1938 నుంచే తమిళనాడు హిందీకి వ్యతిరేకంగా పోరాడుతోంది. 1968లో ద్విభాషా విధానం అమలులోకి వచ్చింది. పవన్ కళ్యాణ్ అప్పటికీ జన్మించలేదు కూడా. తమిళనాడు భాషా విధానంపై ఆయనకు అవగాహన ఉండకపోవచ్చని ఎలంగోవన్ వ్యాఖ్యానించారు.

**పవన్ వ్యాఖ్యలపై రియాక్షన్**

పవన్ కళ్యాణ్ ఇటీవల తమిళనాడు రాజకీయ నాయకులపై విమర్శిస్తూ, తమిళ సినిమాలు వాణిజ్య ప్రయోజనాల కోసం హిందీలోకి డబ్ చేయించుకోవడం అర్థం అయితే, అదే హిందీని వ్యతిరేకించడమంటే ఏంటని ప్రశ్నించారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో డీఎంకే, ఇతర తమిళ రాజకీయ నేతలు తీవ్రంగా స్పందించారు.

# డాన్స్ చేస్తావా? సస్పెండ్ చేయనా?

# పోలీసుకు తేజ్ ప్రతాప్ హుకుం




**పాట్నా:** హోలీ వేడుకలో ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నిర్వాకం ఇప్పుడు బీహార్‌లో రాజకీయ వివాదమవుతోంది. హోలీ సెలబ్రేషన్స్ లో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ హుకుం జారీ చేసి, ఆయనను బెదిరించినట్టు వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో తేజ్ ప్రతాప్ స్టేజ్‌పై మైకు పట్టుకుని, కింద ఉన్న వారికి ఆదేశాలిస్తున్నారు. ఒక దశలో ఒక పోలీసును డాన్స్ చేయమని తేజ్‌ప్రతాప్ ఆదేశించి, అలా చేయకుంటే సస్పెండ్ చేస్తామంటూ బెదిరించారు. పాట్నాలోని తేజ్ ప్రతాప్ నివాసంలో జరిగిన హోలీ వేడుకలో ఈ ఘట్టం చోటుచేసుకుంది.

**జంగిల్ రాజ్‌కు తావులేదు: జేడీయూ**

తేజస్వి యాదవ్ చర్యపై జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ మండిపడ్డారు. ఇవాళ బీహార్‌లో అలాంటి చర్యలకు తావులేదన్నారు. "ఆటవిక రాజ్యం (జంగిల్ రాజ్) ముగిసింది. కానీ లాలూ పెద్ద కుమారుడి ప్రవర్తన చూడండి. పోలీసును డాన్స్ చేయమని, లేకుండా చర్య తీసుకుంటానని ఆయన ఆదేశిస్తున్నారు. లాలూ కుటుంబం ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. బీహార్ మారింది, ఇలాంటి చర్యలకు ఎంతమాత్రం చోటులేదు" అని రంజన్ అన్నారు.

**ఇది ట్రెయిలర్ మాత్రమే: బీజేపీ**

ఆర్జేడీ ఏ విధంగా చట్టరహిత పాలన సాగిస్తుందో, అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా అన్నారు. "తండ్రి లాగానే కొడుకు. ఇంతకు ముందు లాలూ ప్రసాద్ చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకుని బీహార్‌ను జంగిల్ రాజ్‌గా మార్చారు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా కూడా ఆయన కుమారుడు పోలీసులను డాన్స్ చేయమని ఒత్తిడి తేవడం, బెదిరించడం చేస్తున్నారు" అని మండిపడ్డారు. ఇది కేవలం ట్రెయిలర్ మాత్రమేనని, ఒకవేళ ఆర్జేడీ అధికారంలోకి వస్తే చట్టాన్ని చెప్పుచేతల్లో పెట్టుకుని చట్టాన్ని అమలు చేసే అధికారులను కీలుబొమ్మలుగా మారుస్తుందని, అందుకే వారిని అధికారానికి దూరంగా ఉంచాలని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగాల్సి ఉన్నాయి.

## భారత్‌కు ఆ రెండు టెస్లా కార్లు!




టెస్లా భారతదేశంలో తన కార్ల విక్రయాలను ప్రారంభించడానికి సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన అన్ని సన్నాహాలు చేస్తున్న సంస్థ.. తాజాగా భారతదేశంలో రెండు ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల కోసం.. సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియను ప్రారంభించింది. దేశంలో కార్లను విక్రయించే ముందు సర్టిఫికేషన్ - హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి. కాబట్టి టెస్లా ఇండియా మోటార్ - ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో 'మోడల్ వై, మోడల్ 3' కార్ల హోమోలోగేషన్ కోసం రెండు దరఖాస్తులను సమర్పించింది. హోమోలోగేషన్ అనేది.. ఒక వాహనం రహదారికి యోగ్యమైనదని, భారతదేశంలో తయారు చేసిన లేదా దేశంలోకి దిగుమతి చేసుకున్న అన్ని వాహనాలకు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధృవీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వాహన నియమాలకు అనుగుణంగా ఉద్గారం, భద్రత, రహదారి యోగ్యత పరంగా వాహనం భారత మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సంబంధిత శాఖ నిర్ధారించాలి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద కార్ల మార్కెట్ అయిన భారతదేశంలో.. అమెరికన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్నా ఉంది. దీనికి సంబంధించిన ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా పూర్తయ్యాయి. కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు ఇండియన్ మార్కెట్లో అమ్మకానికి రానున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనేదానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాటులో లేదు.

**టెస్లా ధరలు ఎలా ఉంటాయంటే?**

ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (సుమారు రూ. 30.4 లక్షలు). భారతదేశంలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్ %డ% ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో, ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35-40 లక్షలుగా ఉంటుంది. టెస్లా మోడల్ వై ధరలు రూ. 70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు 2023లో 82,688 యూనిట్ల నుంచి 2024లో 20 శాతం పెరిగి 99,165 యూనిట్లకు చేరుకున్నాయి. టాటా మోటార్స్, జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్స్ కంపెనీలు ప్రస్తుతం మార్కెట్ లీడర్లుగా ఉన్నాయి. లగ్జరీ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్ కూడా ఈ సంవత్సరంలో అమ్మకాలలో పెరుగుదలను నమోదు చేసింది. 2024లో బీఎండబ్ల్యు, మెర్సిడెస్ బెంజ్ ఇండియా, వోల్వో కార్స్ ఇండియా, ఆడి, పోర్షే కంపెనీలు 2,809 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించాయి. 2023లో ఈ అమ్మకాలు 2,633 యూనిట్లుగా ఉన్నాయి. మాత్రమే. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ప్రకారం.. భారతదేశంలో ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వెహికల్ రిటైల్ అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగాయి.

## 'రాహుల్‌కు వియాత్నాంపై అంత ఇంట్రెస్ట్ ఏమిటో?'

**న్యూఢిల్లీ:** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ వియాత్నాం పర్యటనపై బీజేపీ మరోసారి విమర్శల వర్షం కురిపించింది. ప్రత్యేకంగా న్యూ ఇయర్, హోలీ సమయాల్లో రాహుల్ వియాత్నాంకు వెళ్లడానికి కారణం ఏమిటో అని సెటైర్లు వేసింది. ఈ మేరకు బీజేపీ ఎంపీ రవి శంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ వియాత్నాం పర్యటనను ప్రధానంగా టార్గెట్ చేశారు. వియాత్నాం పర్యటనలు పదే పదే చేయడంపై రాహుల్ గాంధీనే క్లారిటీ ఇవ్వాలంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తరచు వియాత్నాం అంటూ విమానం ఎక్కుతున్నారని, ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకలకే కాకుండా, ఇప్పుడు హోలీ సంబరాల సమయంలో కూడా రాహుల్ వియాత్నాంలోనే ఉన్నారన్నారు. రాహుల్ ఆ దేశ పర్యటనకు వెళ్లడానికి ఆంతర్యం ఏమిటో తెలుసుకోవాలని తమకు కూడా చాలా ఆతృతగా ఉందన్నారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు జాతీయ సంతాప సభ ఏర్పాటు చేసిన సమయంలో కూడా రాహుల్ గాంధీ వియాత్నాంలోనే ఉన్నారు. అప్పుడు కూడా బీజేపీ విమర్శలు ఎక్కువ పెట్టింది. తమ నాయకుడు మన్మోహన్ సింగ్ సంతాప సభకు దూరంగా ఉండి రాహుల్ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడింది. ఈ జనవరిలో రాహుల్ వియాత్నాం పర్యటనకు వెళ్లిన సమయంలో బీజేపీ విమర్శించగా, కాంగ్రెస్ సంయమనం పాటించింది.. అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హరీష్ రావత్.. రాహుల్ ను వెనకేసుకొచ్చారు. వియాత్నాం ఎకానామిక్ ఫ్రేమ్ వర్క్ ను స్టడీ చేయడానికి రాహుల్ అక్కడకు వెళ్లారంటూ చెప్పుకొచ్చారు.

## పాకిస్థాన్‌లో ఆర్మీ కాన్వాయ్ పై మరో దాడి

పాకిస్తాన్ లోని బలూచిస్తాన్ ప్రావిన్స్ లో పాక్ ఆర్మీపై మరోసారి దాడి జరిగింది. చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ మార్గంలో పాక్ బలగాలకు చెందిన కాన్వాయ్ లక్ష్యంగా శక్తివంతమైన బాంబు పేలుడు సంభవించింది. ఈ దాడిలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించినట్టు సమాచారం. పాకిస్తాన్ బలగాలపై దాడి జరగడం గత 24 గంటల్లో ఇది రెండోసారి. హర్నైలో బాంబ్ డిఫ్యూజ్ స్క్వాడ్ రైల్వే ట్రాక్ ని క్లియర్ చేస్తున్న సమయంలో బాంబు పేలుడు జరిగింది. ఈ వారం ప్రారంభంలో బోలాన్ ప్రాంతంలో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న రైలును బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) హైజాక్ చేసింది. 200కు పైగా పాకిస్తాన్ సైనికులు, ఐఎస్ఐ సిబ్బందిని బీఎల్ఏ బందీలుగా పట్టుకుంది. తమకు చెందిన ఖైదీలను పాక్ ప్రభుత్వం విడుదల చేయాలని, లేకపోతే అందరినీ చంపేస్తామని పాక్ ప్రభుత్వానికి అల్టిమేటం విధించింది. అయితే, తాము విధించిన గడువు ముగియడంతో... 214 మందిని చంపేశామని బీఎల్ఏ ప్రకటించింది.

## నన్ను కూడా కొట్టారు..

## ఏడు రోజులు జైలు తిండి తిన్నా




**గోల్‌హాట్:** కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుచేసుకున్నారు. అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గాన్‌లో "లచిత్ బర్పుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. "అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదలు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.

**పోరాట యోధుడు లచిత్ బర్పుకాన్**

మొఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్పుకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత్ శర్మ అభినందనీయులని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్పుకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. రాబోయే ఐదేళ్లలో లచిత్ బర్పుకాన్ పోలీసు అకాడమీ దేశంలోనే నెంబర్ వన్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి సర్బానంద్ సోనోవాల్ తదితరులు పాల్గొన్నారు.

## గెలవక ముందు జనసేనాని..

## గెలిచాక 'భజన' సేనాని: ప్రకాశ్ రాజ్



**అమరావతి:** త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు డీఎంకే ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. అయితే, నిన్న(శుక్రవారం) రాత్రి జనసేన జయకేతనం సభలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజ్ కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తున్నారు. తాజాగా, పవన్ గెలవక ముందు "జనసేనాని".. గెలిచిన తరువాత "భజన సేనాని" అంటేనా? అంటూ సెటైర్లు వేశారాయన. హిందీ వద్దంటూ దక్షిణాది రాష్ట్రాలకు మద్దతుగా పవన్ గతంలో చేసిన పోస్టులను ట్వీట్‌కి ప్రకాశ్‌రాజ్ జత చేశారు. "హిందీ భాషను తమిళనాడు ప్రజల మీద రుద్దకండి అని చెప్పడం ఇంకో భాషను ద్వేషించడం కాదంటూ అంతకుముందు మరో ట్వీట్ కూడా చేశారు ప్రకాశ్‌రాజ్. "స్వాభిమానంతో మా మాతృభాషను, మా తల్లిని కాపాడుకోవడం" అని పవన్ కళ్యాణ్ గారికి ఎవరైనా చెప్పండి ప్లీజ్..' అంటూ కామెంట్స్ చేశారాయన. కాగా, పవన్ కళ్యాణ్ బహుభాష వ్యాఖ్యలపై డీఎంకే కూడా స్పందించింది. "మా వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇతర భాషలు నేర్చుకునేందుకు మేం వ్యతిరేకం కాదు" అని డీఎంకే అధికార ప్రతినిధి సయూద్ హఫీజుల్లా స్పష్టం చేశారు. తమిళనాడుపై హిందీని బలవంతంగా రుద్దుతున్నారని.. హిందీపై కేంద్రం తీరును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రా!

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. అది వారి అజ్ఞానమే...రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలు పాటించలేదని విమర్శించారు. మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం



అవమానించిందన్నారు. గవర్నర్ ప్రసంగం గాంధీభవన్‌లో కార్యకర్త ప్రసంగంలా ఉందని కొందరు తమ అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉండదని.. తమ కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం.

**బీఆర్ఎస్ వాకౌట్..**

అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

**ఇలా చేస్తే మిగిలేది సున్నానే..**

దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్?

-మొదటిపేజీ తరువాయి

లేదనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. ఈరోజు కరీంనగర్ లో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే.... రాజాసింగ్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా స్పందిస్తూ.... రాజాసింగ్ వ్యాఖ్యలను నేను వినలేదు...బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే రహస్య భేటీలు జరుగుతున్నాయి. రెండు పార్టీలు ఒక్కటే. ఆ రెండు కలిసి బీజేపీని బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**కేంద్రం తెలంగాణకు నిధులివ్వలేదనే ప్రశ్నకు బదులిస్తూ...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమిచ్చిందో ముందు సమాధానం చెప్పమనండి. రైతులకు భరోసా నిధులివ్వడం లేదు. రుణమాఫీని పూర్తిగా అమలు చేయరైతిరి. ఉద్యోగులకు డీఏలియ్యలేదు. రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్, మెడికల్ బిల్స్ ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు భ్రుతి ఇవ్వడం లేదు. వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదు. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500ల ఊసే లేదు. చేసిన పనులకు సంబందించి కాంట్రాక్టర్లకు బిల్స్ ఇవ్వడం లేదు. మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్స్ ఊసే లేదు. కాలేజీలకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు... అసలు మీరు ప్రజలకు చేస్తోందేమిటి? పదేపదే కేంద్రంపై ఏడవడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి? స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే రాష్ట్ర వాటా ఇవ్వడం లేదు. కేంద్రం వివిధ పథకాలకు నిధులిస్తే మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు... అయినా కేంద్రాన్ని బదనాం చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే. గతంలో కేసీఆర్ కూడా ఇట్లనే బదనాం చేయాలనుకున్నరు. ఏమైంది? ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేశారు. మళ్లీ కాంగ్రెస్ అదే పాట పాడుతోంది.

**జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ....**

6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించడానికి, పాలనపై దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే 6 గ్యారంటీలపై అఖిలపక్షం నిర్వహించాలి. అసెంబ్లీలో ఆ హామీలపై చర్చించాలి. పంటలకు నీళ్లందక 10 లక్షల ఎకరాల పంట ఎండిపోతుంటే పట్టించుకోవడం లేదు. నీళ్లుండి కూడా సరైన ప్రణాళిక లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఏమిటి? ఇది కూడా కేంద్రానిదే తప్పని బదనాం చేయాలనుకుంటుందా? ఈ విషయాలపై చర్చించకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో తట్టుకోలేక దెబ్బతీయడానికి ఈ రెండు పార్టీలు కలిసి ఎత్తుగడలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ను ఎంత లేపినా పుంజుకోవడం లేదు. ఆ పార్టీ పరిస్థితి అటుఇటు కానోడి మాదిరిగా తయారైంది. ఇగ లాభం లేదనుకుని బీఆర్ఎస్ ను పెంచి పోషించి బీజేపీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ వేసింది. అందులో భాగంగానే అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుడు జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసి కొత్త ఆయుధాన్ని ఇచ్చింది.

**డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ....**

జనం సమస్యలతో తల్లడిల్లుతున్నరు. ప్రభుత్వంపై కసితో ఉన్నారు. వాళ్లను డైవర్ట్ చేసేందుకు ఈ డ్రామాలాడుతున్నరు. అందులో భాగంగానే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు డీలిమిటేషన్ పై నిర్ణయమే జరగనేలేదు. గైడ్ లైన్స్ రూపొందించనేలేదు. ఏదీ లేకుండా ఏదో జరిగిపోతుందని ఆరోపిస్తున్నాయి. ఎందుకంటే తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వంపట్ల తీవ్రమైన వ్యతిరేక వ్యక్తమవుతోంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి దారుణంగా ఉంది. కేరళలో పరిస్థితి తెలుసు. అందుకే ఆయా పార్టీలన్నీ కలిసి బీజేపీని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాయి. ఆ పార్టీలకు ప్రజా సమస్యలపై చర్చించడానికి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై చర్చించడానికి దమ్ము లేదు. లేనిపోని సమస్యలను స్రుష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. ప్రజలు వీటిని హర్షించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై మీడియా ప్రశ్నకు స్పందిస్తూ.....**

హైదరాబాద్ సహా తెలంగాణ డ్రగ్స్ కు అడ్డాగా మారాయి. వీటిపై చర్యల్లేవు. కానీ మిస్ వరల్డ్, తబ్లిగీ జమాతే సంస్థల సమావేశాల పేరుతో వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇవి చేస్తే హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందా? డ్రగ్స్ తో పిల్లలు అల్లాడుతున్నారు. చిన్న పిల్లలతో డ్రగ్స్ దందా చేయిస్తుంటే ఏం చేస్తున్నారు. డ్రగ్స్ కేసుపై కనీసం విచారణ లేదు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పాత్ర ఉందని తెలిసినా ఎందుకు అరెస్ట్ చేయలేదు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు రేవంత్ రెడ్డి హయాంలోనే దర్జాగా విదేశాలకు వెళ్లిపోతే..ఎందుకు అడ్డుకోలేదు. కాంగ్రెస్ పారిపోయేలా చేస్తుంటే... మమ్ముల్ని పట్టుకుని రమ్మంటే ఎట్లా? మీకు దమ్ముంటే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించండి. లిక్కర్ కేసులో కేసీఆర్ బిడ్డను ఎట్లా అరెస్ట్ చేశామో లోకమంతా చూసింది. ఈ కేసుల్లో కూడా ఎవరి పాత్ర ఉంటే వాళ్లపై ఏ విధంగా చర్యలు తీసుకుంటామో మీరే చూస్తారు. అదేమీ చేయకుండా అన్ని కేసుల్లో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని తెలిసినా కనీసం ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా కాంప్రమైజ్ పాలిటిక్స్ చేస్తున్నరు. నిరంతరం అబద్దాలతో ఒకవైపు కేంద్రాన్ని బదనాం చేస్తూ... ఇంకోవైపు హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ వద్దనున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అమ్ముతూ దోచుకోవాలని చూస్తున్నారు. ప్రజలంతా గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నయి.

# నా ఫొటోలు మార్ఫింగ్ చేశారు.. ఇక వదిలేది లేదంటూ మంత్రి మాస్ వార్నింగ్

**హైదరాబాద్:** సోషల్ మీడియాలో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంత మంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు. సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ



ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

**రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్..**

కాగా, సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదంటూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇలాంటి భాషా ప్రయోగాన్ని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. నోటికి వచ్చింది మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు రేవంత్ రెడ్డి. జర్నలిస్టులకు సైతం విధివిధానాలు రూపొందిస్తామని, అవసరమైతే ప్రత్యేక చట్టాలు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ఆత్మగౌరవం చంపుకుని దిగజారుడు రాజకీయాలు చేయరంటూ ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడూ లేదని, భవిష్యత్‌లో ఇలాగే తప్పుగా మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## మా ముఖ్యమంత్రి స్పీచ్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

పేరుతో అడ్డు అదుపు లేకుండా పోయింది. శ్రీశైలంలో చిన్న మాట దొర్లితే సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా నన్ను ట్రోల్ చేశారు' అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

**తప్పులు, అప్పులు చేసి మీరే ముంచేశారు..**

ఈరోజు సీఎం రేవంత్ ప్రసంగంలో బీఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తప్పులు.. అప్పులు చేసి మీరు ముంచేశారని, ఆ శిక్ష ప్రజలు అనుభవించాలా? అని రేవంత్ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. "తెలంగాణలో ఎవరు చనిపోయినా ఆ మామా, అల్లుళ్లు డ్యాన్సులు చేస్తున్నారు. తెలంగాణలో ఎక్కడ ప్రమాదం జరిగినా వాళ్ల కళ్లలోనే మెరుపు కనిపిస్తోంది. పైశాచికత్వంలో వాళ్లు ఉగాండా అధ్యక్షుడితో పోటీ పడుతున్నారు' అని రేవంత్ విమర్శించారు. కేసీఆర్ రూ. 8. 19 లక్షల కోట్లు అప్పులు చేశారని, తాము వచ్చాక రూ. రూ. 1.53 లక్షల కోట్లు వడ్డీ చెల్లించామన్నారు సీఎం రేవంత్,. ప్రస్తుత తెలంగాణ అప్పు రూ. రూ. 7. 38 లక్షల కోట్లు అని చెప్పారు.

## మంత్రి ఉత్తమ్‌వి పచ్చి అబద్ధాలు

-మొదటిపేజీ తరువాయి

నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

**కేసీఆర్ ఎప్పుడూ చెప్తుండేవారు.. మీపై గౌరవం ఉంది: హరీష్‌రావు**

**హైదరాబాద్ :** సభలో ఎప్పుడూ హుందాగా ప్రవర్తించాలని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెబుతుండేవారని, ఆ మాటను తాము తూచా తప్పకుండా పాటిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అంటున్నారు. శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే.. తమ పార్టీ నేత జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్‌ను ఎ?త్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కోరారాయన. "స్పీకర్ అంటే జగదీష్‌రెడ్డికి, మాకు ఎంతో గౌరవం ఉంది. సభలో హుందాగా ఉండాలని మా అధినేత చెబుతుండేవారు. మేం అలాగే ఉంటున్నాం. స్పీకర్ పట్ల ఆయన అమర్యాదగా ప్రవర్తించలేదు. జగదీష్‌రెడ్డికి మైక్ ఇచ్చి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేది. అయినా ఆయన స్పీకర్‌ను ఏకవచనంతో పిలవలేదు. కాబట్టి జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు ఎత్తేయాలి" అని హరీష్ రావు స్పీకర్‌ను కోరారు. అంతకు ముందు.. సభ ప్రారంభానికి ముందు స్పీకర్‌ను ఆయన ఛాంబర్‌లో బీఆర్ఎస్ శాసనసభా పక్షం కలిసింది. జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ అక్రమం, అన్యాయన్న బీఆర్ఎస్ సభ్యులు.. సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరపున వివరణ కానీ, చివరకు సస్పెన్షన్‌కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి నుంచి వివరణ కూడా తీసుకోలేదని, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. కాబట్టి.. నిర్ణయాన్ని పునఃపరిశీలించి సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు.

## తెలంగాణ ప్రజలకు గమనిక.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్:** తెలంగాణలో మార్చిలోనే ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి నెలలోనే సాధారణం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు.. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ?క్రమంలోనే పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీమ్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఈ జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. అలాగే, శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నందున మరో 7 జిల్లాల్లోనూ శనివారం నుంచి ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని పేర్కొంది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అయితే.. మార్చి 20 నుంచి 24 తేదీల్లో మాత్రం రాష్ట్రంలో అకాల వర్షాలు కురిస్తాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అవి కూడా బలమైన ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుందని కూడా పేర్కొన్నారు. అయితే.. ప్రస్తుతానికి మాత్రం వేడికి బాధపడాల్సిందేనని.. మార్చి 20 తర్వాత మాత్రం రైతులు కాస్త జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# సంపాదకీయం

## ఉక్రెయిన్ శాంతి చర్చల పూర్వాపరాలు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఫిబ్రవరి 28న కలిసి వాగ్వాదానికి దిగి, వైట్‌హౌస్ నుంచి అర్థంతరంగా వెళ్లిపోయిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, సరిగా పది రోజుల తర్వాత ట్రంప్ ఉన్నతాధికారులతో సౌదీ అరేబియాలో సమావేశమై రష్యాతో కాల్పుల విరమణకు అంగీకరించారు. ఆయనకు అంతకన్న గత్యంతరం లేకపోయింది కూడా. ఆ పరిస్థితి ముందే తెలిసిన ట్రంప్‌తో పాటు, జెలెన్‌స్కీకి గట్టి మద్దతుదారులైన యూరోపియన్ దేశాలు, ఇతరత్రా మొత్తం ప్రపంచం కూడా అదే అభిప్రాయంతో ఉంటూ వచ్చింది. చివరకు సౌదీలోని జెడ్డా నగరంలో 11వ తేదీన చర్చలు జరగగా, అమెరికా, ఉక్రెయిన్ కలిసి అదే రోజున సంయుక్త ప్రకటన విడుదల చేసాయి. అందులో ఉన్నదేమిటి, దాని అర్థం ఏమిటి, ఆ ప్రకారం ముందుకుపోగల అవకాశాలేమిటన్నది ముందుగా చూసి, తక్కిన చర్చ తర్వాత చేయవచ్చు. ప్రకటన పాఠాన్ని పూర్తిగా గమనించినపుడు, అందులో ఈ ముఖ్యాంశాలు కనిపిస్తాయి. ఒకటి, శాశ్వత శాంతి దిశగా సాగే ప్రక్రియను ప్రారంభించేందుకు ఇది తగిన సమయం. రెండు, మధ్యంతరంగా 30 రోజుల పాటు కాల్పుల విరమణ వెంటనే జరగాలన్న అమెరికా ప్రతిపాదనను ఆమోదించేందుకు ఉక్రెయిన్ సంసిద్ధతను వ్యక్తపరచింది. విరమణను అన్ని పక్షాల అంగీకరంతో పొడిగించ వచ్చు. అయితే ఇదంతా రష్యా ఆమోదం, ఉక్రెయిన్‌తో పాటుగా ఏకకాలంలో ఆచరణపై ఆధారపడి ఉంటుంది. మూడు, శాంతి సాధనకు రష్యా కూడా ఇందుకు అనుగుణంగా స్పందించటమన్నది కీలకం అనే మాటను రష్యా దృష్టికి అమెరికా తీసుకువెళుతుంది. నాలుగు, ఉక్రెయిన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయాన్ని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అమెరికా వెంటనే పునరుద్ధరిస్తుంది. అయిదు, ఉక్రెయిన్ దీర్ఘకాలిక భద్రత కోసం శాశ్వత శాంతి సాధనకు అమెరికా, ఉక్రెయిన్‌లు చర్చలు ఆరంభిస్తాయి. శాంతి సాధన ప్రక్రియలో యూరోపియన్ దేశాలకు భాగస్వామ్యం ఉంటుంది. ఆరు, ఉక్రెయిన్‌లోని కీలకమైన ఖనిజాల వెలికితీత, వినియోగంపై సమగ్రమైన ఒప్పందం వీలైనంత త్వరలో జరగాలని ఇరుదేశాలు అంగీకరించాయి. ఆ క్రమంలో ఉక్రెయిన్ ఆర్థికాభివృద్ధి జరగటమేగాక, దీర్ఘకాలిక భద్రతకు హామీ ఏర్పడుతుంది. జాగ్రత్తగా పరిశీలించినపుడు దీనంతటిలో కొత్త ఏమీ కన్పించదు. సారాంశం మొత్తం ట్రంప్ గతంలో ప్రతి పాదించిందే. ఏ ఒప్పందమైనా, దాని అమలు అయినా రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకారంపైనే ఆధారపడి ఉంటుంది. రష్యా ఆక్రమణలో గల తమ భూభాగాలను తిరిగి ఇప్పించే హామీని ట్రంప్ లోగడ ఇవ్వలేదు, ఇప్పటికీ ఇవ్వటం లేదు. పైగా, వాటిని రష్యాకు వదలుకోక తప్పదన్న సూచన జెలెన్‌స్కీకి మొదటి నుంచి చేస్తున్నారు. వదలుకునేందుకు సిద్ధమన్నది జెలెన్‌స్కీ వైఖరి కూడా. తన యూరోపియన్ మద్దతుదారుల మాటా అదే. కనుక అందుకు అమెరికా, రష్యా, ఉక్రెయిన్ చర్చలతో ఆమోద ముద్ర పడుతుందనుకోవాలి. అయితే, ఏ భూభాగాలు అన్న ప్రశ్న సమస్యాత్మకం కావచ్చు. రష్యా ఆక్రమించిన క్రిమియాతో పాటు, తూర్పున రష్యన్ జాతీయులు మెజారిటీలో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక భాగం వారికి స్వాధీనం అయినందున వాటిపై బేరసారాల ప్రసక్తి ఉండదు. కాని, మొత్తం దోన్‌బాస్‌ను తమ కివ్వవలసిందేనని అక్కడి రష్యన్ జాతీయులపై తీవ్రమైన అణచివేతలు జరుగుతున్నాయన్నది రష్యా పట్టుదల. ఈ ప్రశ్నపై రాజీ సాధ్యమా? అయితే, ఏవిధంగా? లేక అందుకోసం రష్యా తన యుద్ధాన్ని కొనసాగిస్తుందా? అన్నవి ప్రశ్నలు. మరొక భౌగోళికమైన ప్రశ్న, ఉత్తర సరిహద్దులోని రష్యా ప్రాంతమైన కుర్స్క్‌లో కొంత మేర ఉక్రెయిన్ ఆక్రమించుకోవటం. రష్యాతో చర్చలలో దానిని బేరసారాలకు ఉపయోగించటం ఉక్రెయిన్ పథకం. కాని అందుకు ససేమిరా అన్న రష్యా, అందులో సుమారు 70 శాతాన్ని ఇప్పటికే తిరిగి వశపరుచుకున్నది. అక్కడ ఇంకా మిగిలిన ఉక్రెయిన్ సేనలు రోజు రోజుకు బలహీనపడి ఉపసంహరించుకుంటున్నాయి. ఆ పరిస్థితిలో కుర్స్క్ విషయం అసలు చర్చలలోకి వచ్చేందుకైనా రష్యా అంగీకరించదు. అక్కడ రష్యా దాడులు గత పది రోజులలో ఉధృతం కాగా, ఏ దేశమైనా అట్లాగే చేస్తుందన్నది ట్రంప్ చేసిన వ్యాఖ్య. దానిని బట్టి జెలెన్‌స్కీకి కుర్స్క్ ఒక తరుపు ముక్క కాగలదేమో ఎవరైనా ఊహించవచ్చు.

యుద్ధంలో తాము స్పష్టంగా, ఇక తిరుగులేకుండా ఓడిపోతున్నట్లు కొన్ని మాసాల క్రితమే అర్థమైన జెలెన్‌స్కీ, ఉక్రెయిన్‌కు భవిష్యత్తు రక్షణలపైనే దృష్టిపెట్టి మాట్లాడటం మొదలుపెట్టారు. బైడెన్ అధ్యక్షునిగా ఉన్నంత కాలం అమెరికాతోపాటు యూరప్ ఎన్నెన్ని ఆయుధాలు, నిధులు అందజేసి రష్యా పై ఎన్ని ఆంక్షలు విధించినా ఉపయోగం లేకపోవటం ఇందుకు కారణం. ట్రంప్ రాకతో ఇక అన్ని ఆశలు ఆవిరయ్యాయి. తానింకా గెలవకముందు నుంచే యుద్ధానికి, జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా మాట్లాడటం మొదలు పెట్టిన ట్రంప్, ఎన్నికైన తర్వాత మరింత తీవ్రంగా మాట్లాడారు. జెలెన్‌స్కీయే గాక, స్వయంగా తమ నాయకత్వాన గల నాటో దేశాల రాయబారులనూ తిరస్కరించారు. అదంతా ఫిబ్రవరి 28న జెలెన్‌స్కీతో ముఖాముఖి సమావేశంలో ప్రతిఫలించింది. ట్రంప్ తీరు పట్ల ఆయన, యూరోపియన్ నాయకుల నిరసనలైతే చాలానే వెలిబుచ్చారు గాని, చేయగలిగింది శూన్యమని ఉక్రెయిన్ అధ్యక్షునికి ఒక రోజైనా తిరగక ముందే బోధపడింది. నిజానికి ఆనాటి వాగ్వాద సమయంలో స్వయంగా ట్రంప్ "బేరసారాలు ఆడేందుకు మీ వద్ద ఏశక్తీ లేదు" (యూ డోంట్ హ్యావ్ ఎనీ కార్డ్) అని మీడియా సాక్షిగా హెచ్చరించారు. తను ఆ మాట అంతకు ముందు కూడా అన్నదే. పైగా, పుండు మీద కారం చల్లినట్లు, అటువంటి కార్డ్ పుతిన్‌కు ఉన్నాయన్నారు. భూభాగాలు వదలుకోవాలనటానికి అదొక కారణం. తన వైపునుంచి ఇంతకాలం ఏమీ చేయలేకపోయిన యూరప్, ఇపుడు సైతం నిస్సహాయంగా మాటలు జోరు చూపటం తప్ప ఏమీ చేయలేదన్నది అందరికీ తెలుసు. ఈ పరిస్థితులన్నింటి మధ్య జెలెన్‌స్కీ, తమ భవిష్యత్తు రక్షణమే హామీలిస్తే చాలుననటం మొదలుపెట్టారు. అటువంటివేమీ ఇవ్వలేమని ట్రంప్ స్పష్టం చేసిన ఫిబ్రవరి 28న ఆయనతో వాదనకు దిగి భంగపడ్డారు. చివరకు ఇపుడు జెడ్డాలో, అటువంటి హామీలు లేకుండానే శాంతి చర్చలకు సిద్ధపడి, కాల్పుల విరమణకు అంగీకరించారు. ఇందుకు సంబంధించి గమనించవలసినవి రెండున్నాయి. రక్షణ కోసం ప్రత్యక్ష హామీలు ఇచ్చేందుకు నిరాకరించిన ట్రంప్, ఉక్రెయిన్ తూర్పులోని ఖనిజ నిక్షేపాలను తమకు అప్పగించినట్లయితే వాటి తవ్వకం పనికోసం తామక్కడ ఉంటాం గనుక రష్యా దాడి చేయజాలదని, ఆ పనులు దీర్ఘకాలం పాటు సాగుతాయన్నపుడు అదే ఉక్రెయిన్‌కు రక్షణ కాగలదని ప్రతిపాదించారు. అనగా అటువంటి ఏర్పాటు పరోక్ష రక్షణ అవుతుందన్న మాట. ఈ నర్మగర్భ దౌత్యనీతిని గ్రహించని జెలెన్‌స్కీకి వైట్‌హౌస్ భంగపాటు తర్వాత అది అర్థమైనట్లున్నది. అందుకే అమెరికాతో ఖనిజ ఒప్పందానికి సిద్ధమని ఆ వెనుక ప్రకటించి ఇపుడు జెడ్డాలో సంసిద్ధత వ్యక్తపరచారు. ఆ విధంగా ట్రంప్ వ్యూహం సఫల మైంది. అదే విధంగా దీనంతటిలో ఉక్రెయిన్ నాటో సభ్యత్వ ప్రస్తావన లేకపోకపోవటం విశేషం. జెడ్డా ప్రకటనపై పుతిన్ స్వయంగా ఇంతవరకు స్పందించలేదు. అధ్యక్షుని స్థాయిలో అది జరగదు కూడా. జెలెన్‌స్కీ అంగీకరించినందున ఇక స్వయంగా తాను పుతిన్‌తో మాట్లాడగలనని ట్రంప్ చెప్పినందున, పుతిన్ అందుకోసం ఎదురు చూస్తుండవచ్చు. ఈ అంశాలపై ఇతరత్రా వారి మధ్య అవగాహన ఉండటం వేరే విషయం. అదట్లుంచి, సీనియర్ రష్యన్ అధికారులు గమనార్హమైన వ్యాఖ్యలు కొన్ని చేసారు. ట్రంప్ చర్యలు ఆశాజనకంగా ఉన్నా పూర్తి ఆశలు పెట్టుకోనక్కరలేదని, అంతా బెడిసిపోయినా అందుకు సిద్ధంగా ఉండాలన్నది ఒకటి. చర్చల అజెండాలు వాషింగ్టన్‌లో గాక యుద్ధభూమిలో సిద్ధమవుతున్నాయని, చివరకు ఏదైనా రష్యాకు ఆమోదయోగ్యం కావాలి తప్ప అమెరికాకు కాదన్నది మరొకటి. సమస్య పరిష్కారానికి తాము మొదటి నుంచి పేర్కొంటున్న షరతులలో ఎటువంటి మార్పు ఉండబోదనేది ఇంకొకటి. అదే సమయంలో రాజీలంటేనే కొంత ఇచ్చిపుచ్చుకోవలసి ఉంటుందని తమకు తెలుసునని కూడా వారంటుండటం విశేషం. ఆ ప్రకారం ఏమి జరగవచ్చు? పుతిన్‌తో ట్రంప్ సంభాషణ ఫలితంగా 30 రోజుల కాల్పుల విరమణ అమలుకు వచ్చిన పక్షంలో, ఆ కాలంలో ఏమి జరగవచ్చునన్నది ఆసక్తిగా వేచిచూడవలసిని విషయం. ఇటువంటి క్లిష్టమైన వివాదాలు నెల రోజులలో పరిష్కారమయేవి కావు గనుక, గడుపు పొడిగింపులు అనివార్యం కావచ్చు. మరొక వైపు ట్రంప్ వైఖరిపై కొన్ని సందేహాలకు ఆస్కారం కూడా ఏర్పడుతున్నది. జెడ్డా ప్రకటననే గమనిస్తే, ఒకవైపు కాల్పుల విరమణ అంటూనే ఉక్రెయిన్‌కు సైనిక సహాయ పునరుద్ధరణలోని ఉద్దేశం ఏమిటి? యూరోపియన్ దేశాలు, సైన్యాలు ఇవే రోజులలో తమ సైనికశక్తి బలోపేతం గురించి, ఉక్రెయిన్‌కు శాంతిదళాల పేరిట ఉమ్మడి సేనలను పంపటం విషయమై ముమ్మరంగా చర్చలు జరుపుతుండగా, యూరప్ సేనల మోహరింపు ఏ పేరిట జరిగినా తమకు ఆమోదయోగ్యం కాదని రష్యా స్పష్టం చేస్తున్నా

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం



అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది." ఆయనదీక్షను చేపట్టాక... విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. " పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. అలాంటప్పుడు మనల్ని వాళ్లు వెళ్లిపొమ్మంటే ఎంత కష్టపడతామో.. వాళ్లను మనం వెళ్లిపొమ్మన్నా అంత కష్టపడతారు. అందువల్ల ఉమ్మడిగా నగరం చేస్తే బాగుంటుందన్నారు." "మరి నిర్వివాద ప్రాంతాలతో చాలామంది రాష్ట్రం కావాలంటున్నారు కదా! అంటే.. 'మనం మద్రాసు ఎందుకు వదులు కోవాలి? వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది. మన రాజధాని ఈ నగరంలో వద్దు అని అంతా అంటే నేను ఏమంటా? ఆంధ్ర రాష్ట్రపు రాజధాని వేరేచోట పెట్టుకోవచ్చు. అయితే, ఈ వ్యవహారాన్ని సామరస్యంతో పరిష్కరించుకోవాలి." అయితే, మద్రాసు కోసం ఎందుకు ఉపవాసం చేయటం, విడిచి పెట్టవచ్చు కదా? అని తాను అడిగానని, అందుకు శ్రీరాములు స్పందిస్తూ.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని గుప్తా తెలిపారు. (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952) ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 2008 మే 22వ తేదీన నెల్లూరు జిల్లా పేరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# అలనాటి ఆకాశవాణి మేటి గాయకురాలు గోపాలరత్నం



శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 - మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖులతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమా లను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమాచార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉపయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజాదరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది. మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువయ్యూరులో త్యాగ రాజోత్సవములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్‌గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణిగా నియమితు లయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్‌గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు.

# వరి పంటలో నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**రామాయంపేట,మార్చి15 (సూర్యరేఖ)** ప్రస్తుతం ఈ యాసంగి సీజన్లో రామయంపేట మండల వ్యాప్తంగా 13339 ఎకరాల్లో వరి పంట సాగు అయ్యింది.ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశ నుండి గింజ గట్టి పడే దశలో ఉంది.ప్రస్తుతం వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా శనివారం రామయంపేట మండలం, గ్రామంలో పలు వరి పంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది. ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసాల్లో పెరిగినటువంటి ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో నీటి వినియోగత ఎక్కువగా కావడం వల్ల,వాతావరణంలోని ఎండ ప్రభావంతో ఉష్ణోగ్రత పెరగడం వల్ల నీరు భాష్పీభవన ప్రక్రియ ప్రభావం వల్ల ఎక్కువ మొత్తంలో నీరు ఆవిరి రూపంలో వాతావరణంలో కలుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వరి పంట కీలక దశలో ఉంది.ఈ సమయంలో నీటి ఎద్దడి ఏర్పడినట్లు అయితే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని వివరించారు.చిరు పొట్ట నుంచి గింజ గట్టి పడే దశ వరకు మూడు నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు నీటిని పెట్టాలి,తమ బోరు బావిలో నీటి



లభ్యత అనుగుణంగా మాత్రమే పంటలకు నీటిని పెట్టాల్సి ఉంటుందన్నారు.నీరు వృధా కాకుండా గట్లను సరి చేసుకోవాలి,తడి ఆరకుండా నేల పగుళ్లు రాకుండా అడపాదడపా నీటి తడులను అందిస్తుండాలని సూచించారు. అతి కీలకమైనటువంటి పూత,గింజ గట్టి పడే దశలో ఎట్టి పరిస్థితుల్లో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ విధానాలు చేయడం ద్వారా రైతులకు ఆశించిన దిగుబడి అందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## హెచ్ బి కాలనీ డివిజన్ లో తాగునీటి సరఫరాపై జలమండలి అధికారులతో సమీక్షించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**కాప్రా,మార్చి 15(సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్, శాంతినగర్,అన్నపూర్ణ కాలనీలలో తాగునీటి సరఫరాలో లోప్రెషర్ పై కాలనీవాసులు కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ కు ఫిర్యాదు చేశారు. శనివారం జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమావేశమయ్యారు.మంచినీటి సరఫరా సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాగా పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ శాంతినగర్ అన్నపూర్ణ కాలనీలో తాగునీటి సమస్య అధికమైందని,లోప్రెషర్ కారణంగా సరిపోయేంత నీరు ప్రజలకు అందడం లేదని అధికారులు దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులు అధికారులను కోరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఏజిఎం వేణుగోపాల్, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

## నేడు జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తాం..

**మామిడి సిద్ధిరాములు కాంగ్రెస్ పార్టీ**



**రామాయంపేట,మార్చి15 (సూర్యరేఖ)** టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను ఆగర్వపరిచినందుకు నిరసనగా ఆదివారం ఉదయం 10:00 గంటలకు మెదక్ జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి,ల దిష్టిబొమ్మలను దహన కార్యక్రమం నిర్వహించలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు.కావున ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు,అన్ని బ్లాక్, మండల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పేద ముస్లిం మహిళలు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,మార్చి15 ( సూర్యరేఖ)** పేద ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని అనుపురం ఫంక్షన్ హాల్ ఆవరణలోని మజీద్ లో రియాజ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.ఎన్నో యేండ్ల నుండి పేద ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న రియాజ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శిరీష రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి,కుమార్ స్వామి,మణెమ్మ,బాల రాజు,రహీం తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో సీఐ దేవయ్య ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్..




**బెల్లంపల్లి,మార్చి 15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మెయిన్ బజార్లో ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. డీసీపీ భాస్కర్ ఉత్తర్వులు మేరకు శనివారం బెల్లంపల్లి సీఐ దేవయ్య ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాలను తొలగించారు.ఈ సందర్భంగా సీఐ దేవయ్య మాట్లాడు తూ...రోడ్డుపై ఇబ్బందికరంగా ఎవరు కూడా వ్యాపార సముదాయాలను నడపరాదన్నారు. ట్రాఫిక్ సమస్యకు కారణమైన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ రోల్స్ తప్పక పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ దేవయ్య,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# యువ కార్మికుల చేరికలతో సింగరేణిలో బలపడుతున్న సిఐటియు

**మందమర్రి,మార్చి15 (సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు చేస్తున్న పోరాటాలను గ్రహించిన కార్మికులు యూనియన్ ను ఆదరించి స్వచ్ఛందంగా సింగరేణి వ్యాప్తంగా యూనియన్ లో చేరుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్,లు అన్నారు. ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన సమావేశంలో గని ఫిట్ సెక్రటరీ సంకె వెంకటేష్ ఆధ్వర్యంలో సూరజ్,నరేందర్,లతో పాటు యువ కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ. సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల్లో యువ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యూనియన్ చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలకు ఆకర్షితులై యూనియన్ లో చేరుతున్నారని,కార్మికుల చేరికతో యూనియన్ బలోపేతం అవడమే కాకుండా కార్మికుల హక్కులు డిమాండ్ల సాధన కోసం పోరాటాలు ఆందోళనలు నిర్వహించే గురుతర బాధ్యత యూనియన్ పై ఉందని వారు స్పష్టం చేశారు.కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సొంతింటి కళ సాకారంతో పాటు ఇతర కార్మికుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న ఆందోళనలు, పోరాటాలతో కార్మికులు పెద్ద ఎత్తున యూనియన్లో చేరుతున్నారని అన్నారు.కార్మికుల సమస్యలపై





ప్రధాన ప్రతిపక్ష పాత్రను సీఐటీయూ పోషిస్తుందని, స్ట్రక్చరల్ సమావేశాలు గత గుర్తింపు సంఘం టిబిజీకేఎస్ హయాంలో నిర్వహించలేదని తెలిపారు.దీనిపై ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు గతంలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచిన 2 ఏరియాల్లో స్ట్రక్చర్ సమావేశాలు ఎందుకు నిర్వహించలేదో ఎఐటియుసి నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలనీ వారు హితవు పలికారు. ఏరియాలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాలలో చర్చించిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెండింగ్ ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.గనులలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదర్శ్,విద్యసాగర్,గని కార్మికులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట..

**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**

**ఉప్పల్,మార్చి15 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ అన్నారు.చిలుకానగర్ డివిజన్ లోని నాగదేవత టెంపుల్ ఎదురుగా చిల్కానగర్ గుట్ట పైన ఉన్న వీధులలో మౌలిక సదుపాయాలు,సిసి రోడ్డు,స్ట్రామ్ వాటర్ డ్రైన్,వీధిలైట్ల ఏర్పాటు చేయాలని స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలేందర్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బస్తీ వాసులు డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ...నూతన ప్రతిపాదనలు పంపించడం జరిగిందని,నిధులు మంజూరు అయిన వెంటనే ఒక్కొక్కటిగా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలేందర్, శేఖర్, నవీన్, పాండు,నాగేష్,సమద్, శ్రీకాంత్ యాదవ్,వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బండారి గంగాధర్..



**శివంపేట,మార్చి 15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి రామమ్మ మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న బీసీ నాయకులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ రామమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి తన సొంత డబ్బులు రూ.5 వేలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాతోని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుల్లయ్యగారి కిష్టయ్య, బండారి ముత్యాలు,బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బిజిఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్,గాండ్ల దాసు,బండారి శ్రీకాంత్,డప్పు నర్సింహులు,ఆంధ్ర వెంకటేష్,ముంద్రాతి అశోక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..




**శివంపేట,మార్చి15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పోతులబోగోడ గ్రామానికి చెందిన నిరుడి బిక్షపతి అనారోగ్యంతో మృతి చందాడు.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రజా నాయకులు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా రూ.5 వేలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేర్వయ,విశ్వనాథం,గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్,బిక్షపతి,డప్పు నర్సింలు,బాలరాజు,ఆగమయ్య,చాపల దుర్గయ్య, మంద దశరథ,మంద నర్సింలు,నిరుడి కిష్టయ్య,పందుల వెంకటేశం,బాల నరసింహులు కుమ్మరి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు




**ఉప్పల్,మార్చి15 (సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం భారతి కూచిపూడి డాన్స్ అకాడమీ, గురురత్న చింత శివ అదినారాయణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.అంబపరకు, కులుకగా నడవరో, అలరులు కురియగా,గరుడ గమన, భామాకలాపం, జతిస్వరం,నరసింహ కౌతం,శివాష్టకం,జయ జయ దుర్గే,యమునా తటాక, భో శంభో,మరకత మణిమయ,లేఖ,కుండాపై నృత్యం మొదలైన అంశాలను వసుధ,శ్రావణి ప్రియా,శ్రావ్య శ్రీహరిత, సంయుక్త,నీలోత్పల,లేఖశ్రీ ,లోహిత,చర్విత, నివేదిత, స్నేహిత, సహస్ర,నందిక,వంశిక,లౌక్య ప్రియా,నందిని,తన్వి రెడ్డి,వసు ప్రియా,మొదలైన వారు పాల్గొన్నారు.నాట్య గురువులు యక్షగాన కంటివర డాక్టర్ పసుమర్తి శేషు బాబు, కళారత్న డాక్టర్ వనజ ఉదయ్,లు ముఖ్యఅతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## చిలుకానగర్ శివాలయం పునర్నిర్మాణంకై రూ 2.5116 విరాళం అందజేసిన కొంపల్లి రవీందర్ ముదిరాజ్



**ఉప్పల్,మార్చి15 (సూర్యరేఖ)** చిల్కానగర్ శివాలయం పునః నిర్మాణానికి చిల్కానగర్ వాస్తవ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ముదిరాజ్ సంఘం చిల్కానగర్ అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ రూ. 2,51116 లక్షలు విరాళం ప్రకటించారు.అందులో రూ.1 లక్ష శనివారం ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ,ఆ పరమేశ్వరుడు వారికి,వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను,అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, ఉపాకోశాధికారి ఆడెపు అంజయ్య,గోనె అంజయ్య,ఆర్.బాలరామ్,కావాలి నర్సింహ్మా, తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,మార్చి15(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు పంపరి నగేష్,నానమ్మ గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టి మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ బోధన ప్రారంభం..



**నిజాంపేట,మార్చి15(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్) లో శనివారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగరిక ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సాంకేతిక పరిజ్ఞానంతో పోటీపడేలా, సి, గ్రేడ్ విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలు బయటపడేలా,విద్యార్థుల హాజరు పెంచేలా,వినూతన విద్యలో భాగంగా నూతన విద్య విధానాన్ని జిల్లాలోని 17 పాఠశాలలో భాగంగా నిజాంపేట మండలం పరిధిలో నస్కల్ ప్రాథమిక పాఠశాలలు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఎంపిక కార్యక్రమానికి కృషిచేసిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్,మండల ఎంఈఓ యాదగిరి,జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సత్యం,కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ హేమలత ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఎల్లం,మన్మధ,జాకియా, రాజశేఖర్,రాజయ్య,తల్లిదండ్రులు పున్నమ్మ,అపర్ణ, సావిత్రి,సుమలత,నగేష్ యాదవ్,మహేష్ చారి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ..




**నిజాంపేట,మార్చి15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సునీత మాట్లాడుతూ. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని,హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ్,సోహెల్,రజాక్,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత..



**రామాయంపేట,మార్చి15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మానెగల రామకిష్టయ్య నివాసంలో శనివారం హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం పెద్దలు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవానికి హాజరుకావాలని అయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 20,21వ తేదీలలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో మొదటి రోజు ధ్వజారోహణ కార్యక్రమం,గణపతి పూజ అఖండ దీపారాధన రెండవ రోజు అగ్ని ప్రతిష్ట హెూమ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచయ్య,శంకర్, రాములు, సిద్దయ్య, లింగం,మహేందర్,సత్యనారాయణ,పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసిన టూ టౌన్ ఎస్ఐ




**బెల్లంపల్లి,మార్చి15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ ఆఫీస్ చౌరస్త వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు నిరసనగా బెల్లంపల్లి పట్టణ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన విషయంలో బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య ఫిర్యాదు కేసులు మేరకు టూ టౌన్ ఎస్ఐ. మహేందర్ తెలిపారు.బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సబ్బని అరుణ్,ఎండీ అలీ,తాళ్లపెల్లి మల్లయ్య,కాంపెల్లి రాజం,మద్దెల గోపి,గోగర్ల సత్యనారాయణ,ధర్మేందర్, రంగ రమేష్, దగం చరణ్ సందీప్,పైడిమల్ల చంద్రశేఖర్, ఖలీం,శ్రావణ్, సతీష్,లపై బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యాయి.

## ఈ నెల 17 న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం..




**మందమర్రి,మార్చి15 (సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తేదీన ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కీళ్లు,మోకాళ్ల నొప్పులు,బిపి,షుగర్, పక్షవాతం,అజీర్ణం మలబద్ధకం,అస్తమా,స్త్రీ సంబంధిత,దీర్ఘకాలిక వ్యాధులకు సోమవారం ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్)ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు,కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి యజమాన్యం కోరింది.

## హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన కిషోర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మార్చి 15(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ మేడ్చెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ తండ్రి శ్రీశైలం శుక్రవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి శనివారం ఉదయం శ్రీశైలం మృతదేహానికి నివాళులర్పించి కిషోర్ కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయూలో చేరిన ఇసుక లారీ అన్లోడింగ్ కార్మికులు



**ఉప్పల్,మార్చి15( సూర్యరేఖ)** ఉప్పల్ లోని ఇసుక లారీ అడ్డా వద్ద అన్లోడింగ్ 100 మంది కార్మికులు శనివారం సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న మాట్లాడుతూ...కార్మికుల కోసం నిస్వార్థంగా పనిచేసే సిఐటియులో చేరినందుకు వారికి అభినందనలు తెలియజేశారు.అన్లోడింగ్ కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఇసుక లారీ యజమానులు అన్లోడింగ్ కార్మికులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు.వారు చేస్తున్న పనికి ఇతోదికంగా తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్లోడింగ్ కార్మికులు గంగారాం, భాస్కర్, ప్రసాద్,లక్ష్మణ్,రమేష్,వీరాలాల్,యాదగిరి, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం బాటలో నడిస్తేనే రాజ్యాధికారం





**యుద్ధ వీరుడు కాన్షీరాం..**
**అంబేద్కర్ కలను సాకారం చేసిన కాన్షీరాం..**
**అంబేద్కర్‌కు నిజమైన వారసుడు కాన్షీరాం..**
**ఘనంగా కాన్షీరామ్ జయంతి..**
**జై రాం,జై భీమ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం**

**రాజేంద్రనగర్,మార్చి15** దళితుల అభివృద్ధికి కాన్షీరాం ఎనలేని కృషిచేశారని,దేశంలో అంబేద్కర్‌కు నిజమైన వారసుడు కాన్షీరామేనని జై రాం,జై భీమ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.జై రాం,జై భీమ్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.కాన్షీరాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ...దళితుల అభివృద్ధికి కాన్షీరాం ఎనలేని కృషిచేశారని,దేశంలో అంబేద్కర్‌కు నిజమైన వారసుడు కాన్షీరామేనని అన్నారు.ఓటు ద్వారా సమాజంలో మార్పు,అధికారం సాధించవచ్చని నిరూపించారని కొనియాడారు. ఆయన బాటలో నడిస్తేనే దళితుల బతుకులు మారుతాయని,ఆ దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలన్నదే డాక్టర్ అంబేద్కర్ కల అని దానిని సాకారం చేసిన వ్యక్తి కాన్షీరాం అని తెలిపారు. దేశంలో అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ చూపిన దారి దిక్సూచి అయిందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలను ఏకం చేసి బహుజన సమాజాన్ని నిర్మించాలన్నదే కాన్షీరాం ధ్యేయమని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో నాలుగు సార్లు మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరాంకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో పోయిల జీవన్ దాస్,డాక్టర్ వీర్లపల్లి శ్రీరాములు, వనం నర్సింహా మాదిగ,మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్,గోల్కొండ రాజు కుమార్,పంభాల రాజు,మంత్రి చంద్ర శేకర్,పచ్చ నర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగలారం శ్రీనివాస్,గొడుగు సంజీవ,వీర్లపల్లి నవీన్, పత్యార నర్సింహా,బండారి సుదర్శన్,గోల్కొండ యాదయ్య, ఎ.బాబురావు,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్లసుమన్, కవ్వగూడెం గౌతమ్,ఎడ్లకాడి అనిల్ కుమార్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ.. వారి సంక్షేమమే పోలీసుల ధ్యేయం..







**మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్**

**బెల్లంపల్లి, మార్చి15 (సూర్యరేఖ)** ఆదివాసి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పోలీసులు పని చేస్తున్నారని మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల ) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ స్లోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో త్రీ ఇంక్లైన్,ఫైవ్ ఇంక్లైన్ నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెంలకు చెందిన 365 కుటుంబాలకి,ఒక్కొక్క కుటుంబంకి 5 కిలోల బియ్యం,5 కిలోల గోధుమ పిండి,2 కిలోల పప్పును అందచేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉండడం వారిని విద్య,వైద్య సదుపాయాలు అందే విధంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు.వారికి అన్ని రకాలుగా అండగా ఉండేలా ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు.గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని,ప్రలోభాలకు లోను కాకుండా మంచిని ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు.అనంతరం ఆదివాసి గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.గత సంవత్సరంలో ఈ ప్రాంతం వారికీ రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య,తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్,కన్నెపల్లి ఎస్సై గంగారం,భీమిలి ఎస్సై విజయ్ కుమార్,రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్, సంబంధించిన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# మొకిల రెస్టారెంట్‌లో అపశ్రుతి బిర్యానీలో ఈగలు..!

**విచ్చలవిడిగా,అక్రమంగా మద్యం అమ్మకాలు.. పట్టించుకోని అధికారులు పరిశుభ్రత పాటించని రెస్టారెంట్లపై చర్యలు తీసుకోవాలి..**



**శంకర్‌పల్లి,మార్చి15(సూర్యరేఖ)** శంకర్‌పల్లి మండల పరిధి మొకిలలోని కె కె ఫుడ్ కోర్టు రెస్టారెంట్‌లో ఆహార ప్రమాణాలు ప్రశ్నార్ధకంగా మారాయి.కొండకల్ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఆ రెస్టారెంట్ నుండి హోండెలివరీ ద్వారా బిర్యాని ఆర్డర్ చేసుకొని తినే సమయంలో అందులో ఈగలు కనిపించాయని ఆరోపించారు.ఈ ఘటనతో యువకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రత పాటించని రెస్టారెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.స్థానికులు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇది ఇలా ఉండగా కెకె ఫుడ్ కోర్టులో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.కేకే ఫుడ్ కోర్ట్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో అనేక గొడవలకు,కారకుడు అయ్యాడు తనకు నచ్చని పార్టీ వాళ్లు ఎవరైనా వస్తే ఇష్టానుసారంగా ప్రవర్తించడం,వారిపైన గొడవలకు ప్రేరేపించడం ఇన్చార్జి నైజం..ఇకనైనా అధికారులు చర్య తీసుకొని ఆ డాబాను మూసివేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ఆశా వర్కర్లతో నాచారం కార్పోరేటర్ మహిళా దినోత్సవ సంబరాలు..



**నాచారం,మార్చి15 (సూర్యరేఖ)** నాచారం డివిజన్లో పనిచేస్తున్న 26 మంది ఆశా వర్కర్లతో శనివారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ...ఆశా వర్కర్లు సమాజంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పిస్తున్న వారిని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయం అన్నారు.ఆశ వర్కర్లు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రతి ఒక్క ఆశ వర్కర్లను శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు.తమ సేవలను గుర్తించి సత్కరించి బహుమతులు ప్రధానం చేసిన కార్పోరేటర్ కు ఆశ వర్కర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా





**శివంపేట,మార్చి15 (సూర్యరేఖ)** శివంపేట్ మండల్ పోతుల బోగూడ గ్రామానికి చెందిన నీరుడి బిక్షపతి అనారోగ్యంతో మృతి చెందాడు.ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే వారి సొంత నిధుల నుండి రూ.10 వేలు,ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులు సమకూర్చారు. అదేవిధంగా శివంపేట్ మండలలోని పాంబండ గ్రామంలో గుమ్మల శేఖర్ అనారోగ్యంతో మృతి చెందిన ఆ విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**శివంపేట,మార్చి15 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని పోతుల బోగుడ గ్రామానికి చెందిన నీరుడి బిక్షపతి మరణించాడు.ఈ విషయం సంగతి గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పోతుల బోగూడ గ్రామానికి చెందిన సికేఆర్ యూత్ సభ్యులు మల్కనీ శివకుమార్ గౌడ్, పత్రాల స్వామిగౌడ్,పందుల వెంకటేష్,కుమ్మరి కృష్ణ,మానేపల్లి బాబు,గద్దె నవీన్, మానేపల్లి మహేష్,మంద వేణు,దసరం సురేష్, పందుల విష్ణు,గద్దె ప్రశాంత్,తదితరులు ఉన్నారు.

## ఏఐ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య..



**శివంపేట,మార్చి15 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చిన్నగొట్టుముక్కల ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాలలో మొదటి విడతలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఏఐ ప్రోగ్రాం ను ఎంఈఓ బుచ్చనాయక్ ప్రారంభించారు.3,4,5 తరగతుల విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ద్వారా విద్యను అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ ,స్వాతి,మాజీ సర్పంచ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ అమర్ సింగ్





**రామయంపేట,మార్చి15 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తూప్రాన్ మెడికల్ సూపరిండెంట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అయన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు డాక్టర్లు ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పారిశుధ్య కార్యకలాపాలను ఎలా సిబ్బంది నిర్వర్తిస్తున్నారని పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్యం అందించే దిశగా డాక్టర్లు అన్ని రంగాల్లో కృషి చేయాలని ఆయన సూచించారు.30 పడకల ఆస్పత్రిలో నూతనంగా డాక్టర్లు,నర్సుల అవసరమైన సిబ్బంది కోసం వారి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి విజిలెన్స్ అధికారి రవీందర్ సందర్శించారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలను చూసి తనిఖీ చేశారు.ఏదైనా నిల్వ ఉంచకుండా ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.వారి వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ఆస్తి పన్ను పరిష్కార వేదిక







**ఆస్తి పన్నుల సమస్యల పరిష్కారం కోసం,ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తాం..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**

**రాజేంద్రనగర్, మార్చి 15** ఆస్తి పన్నుల సమస్యల పరిష్కారం కోసం,ప్రజల అనుమానాలను నివృత్తి కోసం ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు.శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ లోని కమిషనర్ చాంబర్లో 'ఆస్తి పన్ను పరిష్కార వేదిక ' సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని తమ ఆస్తి పన్ను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ మాట్లాడుతూ...ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్ష అభ్యర్థనలు,ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు,బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింపుల నమోదు,ఆన్లైన్ బకాయిలు సరి చేయడం,కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు,ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22 న,మార్చి 01,8,15,22,29 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్న వారు పేర్కొన్న తేదీల్లో నిర్వహించే ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంబంధించిన ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆస్తిపన్నుదారులందరూ తమ ఆస్తిపన్ను చెల్లింపులో సమస్యలు ఉంటే ఈ పరిష్కార వేదికల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఆస్కారం ఉంటుంది. మార్చి 31 వరకు నిర్వహించే ఆస్తిపన్ను పరిష్కార సమావేశంలో భవన యజమానులు తమ ఆస్తిపన్ను చెల్లింపులో ఉన్న సమస్యల గురించి అధికారులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత ఆస్తులను పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు.ఆయా ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో సందర్శించి నిజ నిర్ధారణ చేసుకున్న తరువాత పరిష్కారం చూపుతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఎంసీ జయ ప్రకాష్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మాన్యవార్ కాన్షీరాం 91వ జయంతి వేడుకలు

**బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**

**తూర్కయంజాల్,మార్చి15(సూర్యరేఖ)** బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు.బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరాం 91వ జయంతిని పురస్కరించుకుని బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ జనరల్ సెక్రటరీ మల్లెల రఘు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ,ఉపాధ్యక్షులు లపంగి రాజు,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాన్షీరాం సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.బహుజనుల రాజ్యాధికార సాధన కోసం నిరంతరం తపించిన గొప్ప దార్శనికులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని అన్నారు.భారతదేశ రాజకీయ చాణక్యుడు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాల రాజకీయ చైతన్య దీపిక ఓటు మాది రాజ్యం మీదా అని ప్రశ్నించి ఏ వర్గాలైతే అధికారానికి దూరంగా ఉన్నాయో ఆ వర్గాలకు అధికారం రుచి చూపించిన గొప్ప రాజకీయ శాస్త్రజ్ఞుడు మాన్యావార్ కాన్షీరాం అని కొనియాడారు.అదే విధంగా భారతదేశాన్ని పాలించడమే తమ అంతిమ లక్ష్యమని ప్రారంభించిన యజ్ఞమే బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు.మాయావతి నాయకత్వంలో భారతదేశాన్ని పాలించే పాలకులుగా మనం అందరం సిద్ధం కావాలని, కంకణ బద్దులమై పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.యడవల్లి శ్యామ్ భూతం రమణ,జంతుక సైదులు, మల్లెల బాలకృష్ణ,మల్లెల సుదర్శన్,మల్లెల యాదయ్య,మల్లెల జంగయ్య,మీసాల రవికుమార్, బాబురావు,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,మార్చి15** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన శనివారం వేకువజామున వీఐపీ విరామ దర్శన సమయంలో సంప్రదాయ దుస్తులు ధరించి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.దర్శన అనంతరం రంగాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందిచగా,ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...శ్రీ వేంకటేశ్వరుడి కృపా కటాక్షాలతో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందానని తెలిపారు.ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నామన్నారు.శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రావణ్ కుమార్,ఇతరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడండి..

**ఆటో యూనియన్ నాయకులు కట్ట రామ్ కుమార్ కు తెలిపిన వన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య**



**బెల్లంపల్లి,మార్చి15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య ఆటో యూనియన్ నాయకులను పిలిపించి పలు ట్రాఫిక్ సమస్యలపై చర్చించారు.ఆదివారం బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి పట్టణంలో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ వాళ్లు సమస్యలపై చర్చించడం జరిగింది. కాంటా చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు.ఆటోలు ట్రాఫిక్ ను సృష్టిస్తే వారికి ఫైన్లు తప్పవని హెచ్చరించారు.కావున ఆదివారం సమావేశానికి బెల్లంపల్లి పట్టణ రూలర్ ఆటో డ్రైవర్లు అందరూ హాజరు కావాలని,యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఫంక్షన్ హాల్ ఎక్కడ అనేది ఆదివారం గ్రూపులో తెలియజేస్తాం అని తెలిపారు.

## ఆస్తిపన్నుల వసూల్ పై స్పెషల్ డ్రైవ్



**బెల్లంపల్లి,మార్చి 15 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు ఆస్తిపన్ను,మంచినీటి బకాయిలు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.దీర్ఘకాలికంగా పేరుకుపోయిన బకాయి వసూళ్లపై శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.వార్డుల్లో పర్యటించి ఇంటి యజమాల నుంచి బకాయిలను వసూలు చేశారు. సకాలంలో పన్నులు చెల్లించకుంటే వడ్డీ పేరుకుపోయి మరింత భారం అవుతుందన్నారు.ప్రజలు స్వచ్ఛందంగా తమ ఇంటి పన్ను సకాలంలో కట్టి మున్సిపాలిటీకి సహకరించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లపై స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరరావు సమావేశం..



**రామాయంపేట,మార్చి15 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయాన్ని శనివారం స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరావు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ ఆధ్వర్యంలో మేనేజర్ ఎం.శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు,రెవెన్యూ సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు,ఇతర పన్నులు వసూళ్లకు సంబంధించి అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూళ్ల శాతాన్ని మెరుగుపరచడానికి మున్సిపాలిటీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.పట్టణంలో మొండి బకాయిదారులు అందరికీ జప్తు నోటీసులు జారీ చేసి వసూలు చేయాలని తెలిపారు.ఈ మార్చి నెల ఆఖరి వరకు ఆస్తి పన్నులు,ఇతర పన్నులు 95% వసూలు చేసే దిశగా అధికారులు పనిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**ప్రజాభిప్రాయ సేకరణలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**రాజేంద్రనగర్,మార్చి15** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.శనివారం పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా మై హెూమ్ అవతార్,హాల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు.ఈ మేరకు స్థానికులు పలు సమస్యలను బీఆర్ ఎస్ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.ప్రధానంగా హెవీ ట్రక్కులు తిరిగిన కారణంగా రహదారి అద్వాన స్థితిలో ఉందనీ,ఇక్కడ ప్రతి రోజు 30 స్కూల్ బస్సులు,ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు.మున్సిపాలిటీ సిబ్బంది తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతలు చేపట్టాలని కోరారు.హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సంబంధించిన కాండూట్ పై నుంచి మురుగు నీరు ప్రవహిస్తుందని,దీనివల్ల రాబోయే కాలంలో గండిపేట నుంచి వచ్చే మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని,హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఒకప్పుడు శుద్ధమైన మంచినీరు,చేపల కేంద్రంగా ఉన్న ముష్కిన్ చెరువు కలుషితమై దుర్గంధం వెలజలుతూ అన్యాక్రాంతం అవుతుందని,కావున హైడ్రా డిపార్ట్మెంట్,మెట్రో డెవలప్మెంట్ అథారిటీ వారు తక్షణమే స్పందించి ముష్కిన్ చెరువు ఎఫ్.టి.ఎల్,బఫర్ జోన్ లు నిర్ధారించి ఆ ప్రాంతాన్ని సుందరీకరణ కార్యక్రమం చేపట్టాలని కోరారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో తెలుసుకున్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,ముత్తంగి లక్ష్మయ్య, ఉపేంద్రనాథ్ రెడ్డి,కిరణ్ యాలాల, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్,కందాడ ప్రవీణ్ కుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ పట్ల వ్యవహరించిన తీరు బాధకరం

**నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు**



**కామారెడ్డి,మార్చి15(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులతో ఈ నెల 16వ తేదీన ఉదయం 10 గంటలకు సమావేశం ఉండనుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని అన్ని మండలాల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ,ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా, అవమాన పరిచేవిధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.ఇటీవల అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగొలిపారన్నారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్,తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదన్నారు.నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారని,దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని గుర్తు చేశారు.ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారన్నారు.ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు అన్ని మండల కేంద్రాలలో కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి మీడియా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రెడిమిక్స్ ప్లాంట్ల తొలగింపులో ది సిటిజన్ కౌన్సిల్ కీలక పాత్ర

**కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావులు**



**రాజేంద్రనగర్,మార్చి15** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రెడిమిక్స్ ప్లాంట్లను తొలగించడం ఆహ్వానించదగ్గ విషయమని ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,లు తెలిపారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ పరిధిలోనీ హాల్ మార్క్ విసినియాకు చెందిన గౌతమ్ కృష్ణారెడ్డి, అశోక్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రావు,జైపాల్ రెడ్డి,సాయి, ఆదినారాయణ, కవిత, రాధిక, నందన,మనోహర్,నిరంజన్,శ్రీకాంత్,మై హెూమ్ అవుతార్ కు చెందిన, నారాయణ, సుబ్బారెడ్డి,శ్రీధర్,రవి,మైధిలి,సుమిత్ లు,కమ్యూనిటీ ప్రజలు, సీనియర్ సిటిజన్స్ అపార్ట్మెంట్ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ది సిటిజన్స్ కౌన్సిల్ ఎంతగానో పోరాటం చేసిందన్నారు.ఈ సందర్భంగా గడచిన మూడు సంవత్సరాలుగా ఈ అపార్ట్మెంట్స్ కు దగ్గరగా ఉన్న రెడీమిక్స్ ప్లాంట్ ను మూసివేయాలని పలుమార్లు అధికారులకు, అనధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏ రకమైన చర్య తీసుకోకపోవడం చాలా శోచనీయమని వారు తెలిపారు.ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుల చొరవతో రెండు రోజుల క్రితం గౌరవ హైకోర్టు వారు రెడీమిక్స్ ప్లాంటును మూసివేయాలని తీర్పు వెలువరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కౌన్సిల్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని వివరించారు.ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో నివసిస్తున్న ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా,ది సిటిజన్ కౌన్సిల్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రాంత ప్రజానికానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నందుకు ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలిపారు.స్థానికంగా అధ్వానంగా ఉన్న రోడ్డు,పరిశుభ్రత సమస్యలను కూడా పరిష్కరించడానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొమ్ము ఊపెంద్రనాథ్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు బొడ్డు శ్రీధర్,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా పుస్తక ఆవిష్కరణ





**పాల్గొని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్**

**హైదరాబాద్,మార్చి15** ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సుదర్శన్ రావు రాసిన పుస్తకం అందరిలో నూతన ప్రేరణను కలిగించాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు.శనివారం నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ ఇండియా పుస్తక ఆవిష్కరణ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ పాల్గొని పుస్తకాన్ని ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సుదర్శన్ రావు రాసిన పుస్తకంలో ఆయన తన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అనేక స్ఫూర్తిదాయక విషయాలను పంచుకున్నా రన్నారు.ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి నూతన ప్రోత్సాహాన్ని,ఉత్సాహాన్ని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


## 15 రోజులు కావస్తున్న ఏటువంటి జాడలేని రేషన్ బియ్యం..



**శివంపేట,మార్చి15 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలు రేషన్ బియ్యాన్ని ఆహారంగా తీసుకునేవారు చాలామంది ఉన్నారని,నెల రోజుల నుండి రేషన్ దుకాణాల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు.గతంలో ఇలా ఎప్పుడు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలా జరగడం ఏంటి అని,కనీస అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.ప్రజా పాలన అంటూ ప్రజలను మోసగించడం తప్ప వారి అభివృద్ధికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇంకా ప్రజలను మభ్య పెట్టడానికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుడు మాటలు తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని ఇప్పటికైనా నాయకులు,అధికారులు స్పందించి నిరుపేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసి ప్రజల ఇబ్బంది తీర్చాలని పలువురు కోరారు.

## సీఎం సహాయ నిధి..పేదలకు పెన్నిధి

**ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**



**కామారెడ్డి,మార్చి 13(సూర్యరేఖ)** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు శనివారం మొహమ్మద్ అలీ షబ్బీర్ ఎమ్మె ల్యే రూ.20 లక్షల 24 చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. వైద్య సహాయం కోసం సీఎం నిధులు తమకు అందేలా కృషి చేసిన మొహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందజేస్తామని వెల్లడించారు.ఎన్నికలు వచ్చిన హామీల కంటే ఎక్కువగా అమలు చేస్తున్నామని వివరించారు.రుణమాఫీ చేసి చూపించాం,రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు,రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీ రాజేష్‌చంద్రకు శుభాకాంక్షలు తెలిపిన లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్



**కామారెడ్డి,మార్చి15(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాకు బదిలీపై నూతనంగా వచ్చిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు నునావత్ గణేష్ నాయక్ ఎస్పీ రాజేష్ చంద్రకు పూలమొక్కను బహూకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ చౌహాన్,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్,మాచారెడ్డి మండల అధ్యక్షులు శంకర్ నాయక్,బద్రి నాయక్,గోండు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, తిరుపతి నాయక్,ఓంకార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఛావాకు రెండో బ్రేక్ పడింది

మూడు వారాలు ఆలస్యంగా విడుదలైనా మంచి వసూళ్లతో తెలుగు వెర్షన్ బోణీ మొదలుపెట్టిన ఛావాకు వసూళ్లు బాగానే నమోదవుతున్నా ఏదో ఒక బ్రేక్ పడుతూనే ఉంది. ఇప్పటిదాకా సుమారు పద్నాలుగు కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని ట్రేడ్ టాక్. దీని ఇండియా వైడ్ రేంజ్ కి ఇది కొంచెం తక్కువే అయినా డబ్బింగ్ అందులోనూ మరాఠీ వీరుడి కథకి టాలీవుడ్లో ఇంత ఆదరణ దక్కడం విశేషమే. అయితే రిలీజ్ టైంలో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రూపంలో కలెక్షన్లు కొంత ప్రభావితం కాగా తాజాగా కోర్ట్ చూపిస్తున్న జోరు ఛావాకు ఇంకో ప్రతిబంధకంగా మారింది. ఆడియన్స్ కి మరో ఛాయస్ దొరకడంతో షిఫ్ట్ అయిపోతున్నారు. సో ఛావా ఫైనల్ రన్ కు దగ్గరగా ఉన్నట్టే. దేశవ్యాప్తంగా ఏడు వందల కోట్లు వసూలు దాటేసిన ఈ హిస్టారికల్ డ్రామా సహస్రం అందుకుంటుందా లేదానే దాని గురించి బాలీవుడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఛావా ఇప్పటికీ నెమ్మదించలేదు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఏకంగా పుష్ప 2ని దాటేసి సరికొత్త బెంచ్ మార్కులు సృష్టించింది. ఢిల్లీ, ముంబై సర్క్యూట్స్ లో కలెక్షన్లు స్ట్రాంగ్ గా ఉన్నాయి. తెలుగు నుంచి కనీసం ఒక యాభై కోట్ల గ్రాస్ ని నిర్మాతలు ఆశించారు కానీ ఇప్పుడది నెరవేరే సూచనలు తగ్గిపోయాయి. పాతిక కోట్లను అందుకోవడమే అచీవ్ మెంటని చెప్పొచ్చు. నెమ్మదించిన సంగతి పక్కనపెడితే ఛావాకు మార్చ్ 26 దాకా ఛాన్స్ ఉంది. మధ్యలో చెప్పుకోదగ్గ రిలీజులేం లేవు. కోర్ట్ నిలబడింది కానీ కిరణ్ అబ్బవరం దిల్ రుబాకు వస్తున్న స్పందన చూస్తుంటే దాన్ని కొంతమేరకు ఛావా వాడుకోవచ్చు. పంపిణి చేస్తున్న గీత ఆర్ట్స్ ప్రమోషన్స్ ఆపేసింది. ఎలాగూ జనంలోకి వెళ్ళిపోయింది కాబట్టి కొత్తగా హంగామా చేయాల్సిన పని లేదన్న ఉద్దేశంతో సైలెంటయ్యింది. పరీక్షల సీజన్ కావడం కూడా ఛావాకు ఒక అడ్డంకి. పిల్లలను థియేటర్లకు దూరంగా ఉంచిన తల్లితండ్రులు తాము కూడా ఇంటికే పరిమితమయ్యారు. దీని వల్ల ఛావా రీచ్ మీద ప్రభావం పడిందన్నది వాస్తవం.

# క్లీవేజ్‌షోతో కుర్రకారుకు కిర్రెక్కిస్తున్న అలయ






## ఖైదీ 2 ఎప్పుడు రావొచ్చంటే

సౌత్ ఇండియన్ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా పేరొందిన లోకేష్ కనగరాజ్ కు మర్చిపోలేని బ్రేక్ ఇచ్చింది ఖైదీ. తెలుగులో కార్తీ మార్కెట్ కి తిరిగి జీవం పోసింది కూడా ఈ బ్లాక్ బస్టరే. కేవలం ఒక రాత్రిలో జరిగే సంఘటనలు తీసుకుని పీక్స్ హీరోయిజం చూపించిన తీరుకి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. ఏకంగా విజయ్ లాంటి స్టార్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడంటే అది ఖైదీ ప్రభావమే. అందుకే ఆ క్లాసిక్ అంటే అభిమానులకు తగని మక్కువ. అయితే ఆ సినిమాలో చాలా ప్రశ్నలు మిగిలిపోయాయి. ముఖ్యంగా కార్తీ ఎందుకు జైలుకొచ్చాడనే పాయింట్. ఇవన్నీ సీక్వెల్ లో చూపిస్తానని లోకేష్ చెబుతూ వచ్చాడు.రజనీకాంత్ కూలి తర్వాత ఖైదీ 2నే మొదలవుతుందని చెన్నై వర్గాలు గతంలో ఉటంకించాయి. తాజా అప్డేట్ ప్రకారం ఇప్పుడీ సీక్వెల్ 2026 ఏప్రిల్ కి వాయిదా వేశారట. అంటే దీనికన్నా ముందు మరో సినిమా తీస్తాడానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సూర్యతో రోలెక్స్ ఏమైనా పట్టాలు ఎక్కిస్తాడానే డౌట్ కూడా వస్తోంది. క్లారిటీ ఏంటంటే కూలి ఈ దసరా లేదా దీపావళికి రిలీజవుతుంది. ఆ తర్వాత లోకేష్ కొంచెం బ్రేక్ తీసుకుంటాడు. అంటే డిసెంబర్ దాకా అనుకుందాం. కొత్త స్క్రిప్ట్ మొదలుపెట్టినా దానికో ఆరు నెలలు పైనే కావాలి. అంటే అటు ఇటుగా ఏప్రిల్ వచ్చేస్తుంది. సో ఖైదీ 2నే నెక్స్ట్ అనే క్లారిటీ వస్తున్నట్టేగా. రోలెక్స్ కి ఇంకా చాలా టైం పడుతుంది. ఎందుకంటే రెట్రో అయిపోయింది. 45వ సినిమా ఇంకా సగమే అయ్యింది. వెట్రిమారన్ వడివాసల్ కోసం సూర్య ఎక్కువ సమయం త్యాగం చేయాల్సి ఉంటుంది. వీటి మధ్యలో రోలెక్స్ అవ్వని పని. పోనీ విక్రమ్ 2 అనుకుంటే అటు కమల్ హాసన్ కూడా బిజీగా ఉన్నారు. సో ఖైదీ 2కి రూట్ క్లియర్ గా ఉందనేది ఓపెన్ సీక్రెట్. కాకపోతే ఖచ్చితంగా ఇదే మొదలవుతుందా లేక లోకేష్ మనసు మారుతుందా అనేది వేచి చూడాలి. విపరీతమైన అంచనాలు మోస్తున్న కూలి కనక బ్లాక్ బస్టర్ అయితే లోకేష్ పేరు దేశం దాటి మారుమ్రోగడం ఖాయం.



## హిట్ 3 బుకింగ్స్ మొదలెట్టొచ్చు

కోర్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాని మాట్లాడుతూ ఒకవేళ ఈ సినిమా నచ్చకపోతే హిట్ 3 చూడొద్దంటూ పిలుపునివ్వడం ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం. ఎంత నమ్మకం ఉన్నా మరీ ఇంత పెద్ద స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. కానీ నాని కాన్ఫిడెన్స్ మరోసారి గెలిచింది. కోర్ట్ యునానిమస్ విన్నర్ గా నిలిచింది. సాధారణంగా కోర్ట్ రూమ్ డ్రామాలు టాలీవుడ్ లో ఆడిన దాఖలాలు తక్కువ. ఇప్పుడు హిలేరియస్ అంటాం కానీ అప్పట్లో చెట్టు కింద ప్లీడర్ కూడా యావరేజే. వకీల్ సాబ్ వంద కోట్లు దాటలేదు. అందుకే కోర్ట్ విజయావకాశాల మీద అనుమానాలు లేకపోలేదు.ఇప్పుడవన్నీ బద్దలైపోయాయి. కోర్ట్ బుకింగ్స్ మొదటి రోజుకు పోటీగా శని ఆదివారాలు ఎక్కువగా జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. పోటీలో ఉన్న వాటిని తోసిరాజని బుకింగ్ ట్రెండ్స్ లో జోరు చూపిస్తోంది. ఇప్పుడు నాని నిశ్చింతగా ఉన్నాడు.



# స్కూల్ లవ్‌స్టోరీ .. ఆకట్టుకుంటున్న ట్రైలర్

ప్రేమ కథలకు టాలీవుడ్‌లో ఎప్పుడు మంచి ఆదరణనే ఉంటుంది. డిఫరెంట్ లవ్‌స్టోరీతో వచ్చిన చిత్రాలను ఆడియన్స్ హిట్ చేస్తుంటారు. అందుకే తెలుగు తెరపై ప్రేమ కథలు వస్తూనే ఉంటాయి. త్వరలోనే మరో స్వచ్ఛమైన ప్రేమ కథ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది" ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. "కాలమేగా కరిగింది" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,